క్లుప్తంగా

పోతునూరులో నేడు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

దెందులూరు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం పోతునూరులో బుధవారం సర్పంచ్ బోదుల స్వరూప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని తెలిపారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి హాజరవుతారని పేర్కొన్నారు. కేదవరం, పోతునూరు, ఉండ్రాజవరం, లక్ష్మీపురం, దోసపాడు సమీప గ్రామాల్లోని ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాని కోరారు.

నేడు వంగూరులో 'గడప గడపకు'

పెదవేగి : వంగూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బుధవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి పెదవేగి మండలంలోని వంగూరు సచివాలయం పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహించనున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సొసైటీ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని జానంపేట బాబు కోరారు.

ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

దెందులూరు: ఇక గేర్ మార్చి, రాజకీయం చేస్తాం. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేస్తామని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజవర్గ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. దెందులూరు నియోజకవర్గంలో మళ్లీ వైఎస్సార్ సీపీ విజయకేతనాన్ని ఎగుర వేస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కుల, మత, ప్రాంతాలకు, వర్గాలకు తావులేకుండా వివక్ష చూపకుండా అర్హులందరికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారంతో పథకాలు అందించామన్నారు. విద్య, వైద్యం, ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమాలు వ్యక్తిగతంగా మరిచిపోలేని సంతృప్తిని అందించాయన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ తాను వ్యక్తిగతంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వెళ్లి ప్రజలను పలకరించి సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసినట్టు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఉంగుటూరు: కైకరం జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థిని ఉల్లిబోయిన మేరీ అండర్ 14 విభాగంలో డిస్కస్ త్రోలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. అండర్ 17 విభాగం పరుగు పందెంలో మాన్యం ఆంజనేయస్వామి ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. విద్యార్థులను హైస్కూలు హెచ్‌ఎం ప్రసాదరావు మంగళవారం అభినందించారు. పెదతాడేపల్లి భారతీయ విద్యాభవన్స్‌లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్కూలు గేమ్స్‌లో భాగంగా పోటీలు నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయులు జి.నాగసుధ, ఇ. పాపాయమ్మను ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు అభినందించారు.


పోలవరం కుడికాలువలో మృతదేహం లభ్యం

పెదవేగి : పెదవేగి మండలం అంకన్నగూడెం సమీపంలో పోలవరం కుడికాలువ వంతెన దగ్గర ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైందని పెదవేగి ఎస్సై ఎం.లక్ష్మణ్ తెలిపారు. సుమారు ఐదున్నర అడుగుల ఎత్తు, 35–40 ఏళ్ల వయస్సు ఉంటుందని, కాఫీ రంగు గళ్ల లుంగీ, గోధుమ రంగు చొక్కా ధరించి ఉన్నాడని ఆచూకీ తెలిసిన వారు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

పురుగు మందు తాగి వ్యక్తి మృతి

పెదవేగి : భార్యతో విడిపోయిన ఓ వ్యక్తి జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెదవేగి ఎస్సై ఎం.లక్ష్మణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కూచింపూడికి చెందిన చెన్నమనేని వీరవెంకట సత్యనారాయణ నాలుగేళ్లుగా ఒంటరిగా ఉంటున్నాడు. దీంతో జీవితంపై విరక్తితో మంగళవారం ఉదయం పురుగు మందు తాగాడు. అతడ్ని కుటుంబ సభ్యులు స్థానిక ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఉదయం 11 గంటలకు మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

పింఛన్ అందజేత



వెంకటరత్నంకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ కనకదుర్గ

భీమడోలు: స్థానిక పంచాయతీ పరిధిలోని వలంటీర్ మంగళగిరి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగికి మంగళవారం పింఛన్ సొమ్మును అందించారు. లింగంపాడుకు చెందిన గోగులమూడి వెంకటరత్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి తెలుసుకున్న వలంటీర్ పులిపాటి కనకదుర్గ మంగళగిరి వెళ్లి అతనికి పింఛన్ సొమ్ము అందించింది. వలంటీర్‌ను పలువురు అభినందించారు.

ఆరోగ్య సురక్షతో పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ప్రారంభం
- రోగ నిర్ధారణ పరీక్షలు, మందుల అందజేత



గణపవరం: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుబాబు



ఏలూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో అందిస్తున్న సేవలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



గణపవరం: చిలకంపాడులో ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

గణపవరం: పేద ప్రజలందరికీ నాణ్యమైన వైద్యసేవలు ఉచితంగా అందించాలన్న ఏకైక లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం గణపవరం మండలం కేశవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రతి సచివాలయం పరిధిలోని ప్రజలందరి ఆరోగ్య వివరాలు నమోదు చేసి, అవసరమైన వారికి సంబంధిత వైద్య నిపుణులతో ఉచిత వైద్య సేవలు, మందులు అందిస్తామని అన్నారు. మెరుగైన వైద్యం అవసరమైన వారికి ఇతర పెద్ద ఆస్పత్రులకు సిఫారసు చేస్తారని అన్నారు. కంటి పరీక్షలు చేసిన అనంతరం వృద్ధురాలికి కళ్లజోడును అందించారు. సర్పంచ్ మిడతాని కామేశ్వరి నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు వేగేశ్న విజయ దుర్గానందిని, సొసైటీ అధ్యక్షుడు దండు మురళీ, ఉపసర్పంచ్ దండు వాసురాజు, వైద్యాధికారి పులపర్తి సంతోష్, వ్యవసాయ సలహా సంఘం జిల్లా అధ్యక్షుడు వెజ్జు వెంకటేశ్వరరావు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటింటా ఆరోగ్య సర్వే

గణపవరం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని, ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని చిలకంపాడు సర్పంచ్ చుక్కా అప్పారావు కోరారు. గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు వైద్య నిపుణులు పూర్తిస్థాయి వైద్యం ఉచితంగా అందజేస్తారని ఆయన అన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వైద్య పరీక్షలు చేసి, వారి ఆరోగ్య సమస్యలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకుడు నామాలరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి పోటెత్తిన జనం

ఉంగుటూరు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం మంగళవారం చిన్న వెల్లమిల్లి గ్రామంలో ఏర్పాటు చేశారు. ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం మండల కన్వీనర్ డా. శ్రావణరెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 284 మంది వైద్య శిబిరానికి హాజరై వైద్య సేవలు పొందారు. ఈ శిబిరంలో స్త్రీల వైద్య నిపుణురాలు డా. ఆశాపూర్ణిమ, ఎముకల స్పెషలిస్టు డా. కాంతికిరణ్, కాగుపాడు పీహెచ్‌సీ డా. సాయిఅనూష, డా.శ్రావణరెడ్డి వైద్య సేవలందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఇద్దరు రోగులను ఆసుపత్రులకు సిఫారసు చేశారు. సర్పంచి వస్కాకు మారరాజ, తహసీల్దారు వెంకటరమణ, ఈవోపీఆర్డీ షంషుద్దీన్, కార్యదర్శి బాలాజీ, ఏఎస్సై చౌదరి, ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

భీమడోలు: ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలన్నదే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లక్ష్యమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలు సచివాలయం–1 వద్ద మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి, ఏలూరు ఆర్డీవో ఎన్.ఎస్‌కే ఖాజావలీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాసుబాబు హాజరయ్యారు. ప్రతి విభాగంలోని రోగులకు సంబంధించిన కూపన్లను ఏలూరు ఆర్డీవో ఖాజావలి పరిశీలించారు. సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్, ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఏఎంసీ చైర్మన్ ఇంజే టి నీలిమజూనియర్, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల సాగు సలహా మండలి చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, ఎంపీటీసీ ఆల్తి గోపి, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరారవు, ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, వైద్యాధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలకే జగనన్న ఆరోగ్య సురక్ష

నిడమర్రు: రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభించినట్లు మండల ప్రత్యేక అధికారి వై. రామకృష్ణ అన్నారు. మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం అడవికొలను ప్రభుత్వ స్కూల్లో నిర్వహించారు. 316 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసారు.తహసీల్దారు జీఎస్ఎల్ సాయిరాజు, ఎంపీడీవో జి.విజయకుమారి, ఎంఈవో రాంబాబు, సర్పంచ్ వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ సత్యవతి, వైద్యులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్షతో' ప్రజలకు ఎంతో మేలు



దెందులూరు: మసీదుపాడు పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం



భీమడోలు: రోగులకు అందించిన కూపన్లు పరిశీలిస్తున్న ఏలూరు ఆర్డీవో ఖాజావలీ

దెందులూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దూరదృష్టితో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం అన్నారు. మంగళవారం మసీదుపాడు ప్రాథమిక పాఠశాలలో గోపన్నపాలెం సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి, వైద్య సేవలను పరిశీలించారు. గోపన్నపాలెం వైద్యాధికారి డాక్టర్ రాజేష్, వివిధ విభాగాలకు చెందిన వైద్య బృందం మసీదుపాడు, వేగవరం, చల్లపల్లి, కొత్తపల్లి, సానిగూడెం గ్రామాల నుంచి వచ్చిన 770 మందికి 20 విభాగాల్లో వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరికుమార్, గ్రామ కార్యదర్శి స్టానిష్ బాబు, ఎంపీహెచ్ఈఓ సత్యనారాయణ, ఎంపీటీసీలు ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వా ప్రభుదాసు, గోపన్నపాలెం వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వీరంకి సత్యనారాయణ, మోర్ల సుబ్బారావు, వార్డు మెంబర్లు, సచివాలయ ఉద్యోగులు, గృహసారథులు, వలంటీర్లు, దెందులూరు మండల సచివాలయాల కన్వీనర్ కట్టా ఏసుబాబు ఉన్నారు.

పేదల ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం

ఏలూరు రూరల్: పేదలను ఆరోగ్యవంతులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. మంగళవారం ఏలూరు మండలం మాదేపల్లి జెడ్పీ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని చెప్పారు. శిబిరానికి వచ్చిన వారి అనారోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 323 రోగులకు పలు రకాల పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశామని వైద్యులు చంద్రవళి, ప్రదీప్ తెలిపారు. ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు, సర్పంచ్ కూరపాటి శ్రీరామ్‌ప్రభుదేవ్, ఉపసర్పంచ్ నరహరశెట్టి రాధాకృష్ణ, జాలిపూడి సొసైటీ చైర్మన్ బొల్లిముంత రాము, వైసీపీ మండలధ్యక్షుడు తేరా ఆనంద్, ఎంపీడీఓ బి.ప్రణవి, తహసీల్దార్ జె.శ్రీనివాసరాజు, కార్యదర్శి సుమలత పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

పెదపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ప్రజలకు సూచించారు. మండలంలోని ఏపూరులో జగగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని వైద్య సేవలు అందిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ పేదలకు ఈ వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అవసరమైన వారికి ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన చికిత్స చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి ఏపూరు సర్పంచ్ బోడగిరి రామకృష్ణ, బెజవాడ నర్సింహరావు, పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు అనూహ్య స్పందన

పెదవేగి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని కేఆర్‌ఆర్‌సీ డిప్యూటీ కలెక్టర్ జీవీవీ సత్యనారాయణ అన్నారు. మంగళవారం పెదవేగి మండలం కూచింపూడిలోని సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. తహసీల్దార్ ఎస్ నాగరాజు, ఎంపీడీవో జీ ఆర్ మనోజ్, పెదవేగి సొసైటీ చైర్మన్ పెనుమాక వెంకట సుబ్బారావు, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు, మెట్లపల్లి సూరిబాబు, గంగిరెడ్డి కృష్ణ ఆంజనేయులు, డాక్టర్లు పాల్గొన్నారు.



నిడమర్రు: అడవికొలను వైద్య శిబిరంలో సూచనలిస్తున్న మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ



ఉంగుటూరు: చిన్న వెల్లమిల్లి ఆరోగ్య సురక్ష శిబిరంలో రోగిని పరీక్షిస్తున్న స్త్రీవైద్య నిపుణులు బి.ఆశాపూర్ణిమ



పెదవేగి: కూచింపూడి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ జీవీవీ సత్యనారాయణ



పెదపాడు: ఏపూరులో వైద్య శిబిరాన్ని ప్రారంభించి బీపీ పరీక్ష చేయించుకుంటున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు

- ప్రజల బ్యాంకు ఖాతాలకు నేరుగా నగదు జమ
- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- నాయుడుగూడెం,ఖాజీగూడెంలో గడపగడపకు మన ప్రభుత్వం



నాయుడుగూడెంలో ప్రజలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదపాడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, పథకాల లబ్ధిని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తున్నట్టు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదపాడు మండలంలోని నాయుడుగూడెం,ఖాజీగూడెంలో సోమవారం రాత్రి ఆయన పల్లె నిద్ర చేసి మంగళవారం ఉదయం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి మహిళలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలోని ఎస్సీ ఏరియాలో డ్రైనేజీ, రహదారి నిర్మాణం చేయడంపై గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు.వైఎస్సార్‌సీపీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. వలంటీర్లు ప్రజలకు కావాల్సిన పథకాలు అందించడంలో చురుకుగా వ్యవహరించాలని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామా ల్లో రహదారులు నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, జిల్లా రైస్ మిల్లర్ల అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, మండల సచివాలయాల కన్వీనర్ అక్కినేని గోపీ, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, స్థానిక సర్పంచ్ సిద్ధాబత్తిన జోజమ్మ, ఎంపీటీసీ మారుమూడి కృపామణి స్థానిక నాయకులు పాల్గొన్నారు. నాయుడుగూడెంలో పల్లె నిద్ర చేసి గ్రామంలో నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఖాజీగూడెంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, స్థానిక నాయకుడు బేతాళ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాల అమలు

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- కైకరంలో గడపగడపకు మన ప్రభుత్వం



కైకరంలో ఇంటింటా తిరుగుతూ ఎమ్మెల్యే వాసుబాబు గడపగడపకు మన ప్రభుత్వం విధానాన్ని తెలియజేస్తున్న దృశ్యం

ఉంగుటూరు: రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మండలంలోని కైకరంలో మంగళవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి వాసుబాబు పర్యటించారు. ఈ సందర్భంలో వాసుబాబు మాట్లాడుతూ మన రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌ని ఆదర్శంగా తీసుకునే ప్రయత్నం కేంద్రం చూస్తోందన్నారు. పాదయాత్ర చేయడం ద్వారా సమాజంలోని అన్నివర్గాల ప్రజలు కష్టాలను చూసిన జగన్ అనేక సంక్షేమ పథకాలు రూపకల్పన చేసి అమలు చేస్తున్నారని అన్నారు. జగన్ సీఎం నాయకత్వంలో పేదలకు మేలు చేకూరిందని అన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో పేదరికం తగ్గి, ఆర్థిక అసమానతలు తొలగాయని అన్నారు. సంక్షేమం, విద్య, వైద్యానికి పెద్ద పీట వేసి పనిచేస్తున్న సీఎం జగనన్న నాయకత్వాన్ని ప్రజలు బలపర్చాలని వాసుబాబు కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, నాయకుడు కొరిపల్లి శ్రీనివాసరావు, ఉపసర్పంచి మట్టా మురళి, గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్క శ్రీను, ఎంపీటీసీ సభ్యులు పంతులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సమాజ స్థాపనే మానవత లక్ష్యం

భీమడోలు: ఉత్తమ సమాజ స్థాపనే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యమని శాంతి రథాల కమిటీ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ అప్పక రాంబాబు అన్నారు. భీమడోలు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని భీమడోలు, గుండుగొలను, పూళ్ల, ఎంఎంపురం గ్రామాల్లోని పేద కుటుంబాలకు, ప్రతిభ గల విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారు. భీమడోలుకు చెందిన విద్యార్థులు డి.సాయితేజస్విని, యు.నాని, సీహెచ్ సూర్యతేజ ఒకొక్కరికి రూ.15వేల చొప్పున రూ.45వేల ఆర్థిక సాయం అందించారు. గుండుగొలనులో టి.సుమన్‌బాబుకు రూ.5వేలు, మరో ముగ్గురు సభ్యులు రూ.3వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని అందించారు. ఎంఎంపురంలో మద్దాల వెంకట రామారావుకు రూ.5వేలు అందజేసారు. పూళ్లలో పేద వృద్ధ దంపతులు కె.పూర్ణయ్య, సిరిబత్తిన భవానీ కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాలు, సాయిరామ్ క్లాత్ షోరూమ్ అధినేత పున్నం గోపి నూతన వస్త్రాలను అందజేశారు. మండల అధ్యక్షుడు వట్టి సుగుణాకరరావు, కార్యదర్శి అడబాల బాబి, మండల చైర్మన్ నూకరాజు, జాయింట్ కార్యదర్శి అల్లాడ ప్రసాదరావు పాల్గొన్నారు.